# అబ్బాయి ఆట

పాలపర్తి ఇంద్రాణి



**కవిత:** అబ్బాయి ఆట

**రచన:** పాలపర్తి ఇంద్రాణి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: జూన్ 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2779

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# అబ్బాయి ఆట

మల్లె పొదను
గాలి తట్టి లేపాక
తెల్ల మబ్బులు
ఎటో ఎగిరి వెళ్ళాక

మసక వెలుతురు
వీధి వాకిలి చేరాక
సందె మల్లెలు
మెడలు తిప్పి చూసాక

రాత్రి దీపాలు
నింగిన ముగ్గులేసాక
వెన్నెల్లో పూవుల
రేకలు మెరిసాక

అప్పుడు, ఆడీ ఆడీ
అలసిన అబ్బాయి

ముక్కలైన నక్షత్రాలను
చొట్టబడ్డ చందమామను
మబ్బుల బండిలో పోసేసి

బువ్వ పెట్టమంటూ
వంట ఇంటిలోకి
జువ్వలా
పరిగెట్టుకు వస్తాడు.

★

For Latest Telugu Books - Visit now:

Kinige
.com